## సురజాడ వీధి

మంగళసూత్రధారణ జరిగిపోయింది! వలుదిశల మంచి అక్షింతల జడివాన కురిసింది. కన్నెపిల్లలు అప్రయత్నంగా మెడలనోసారి తడుముకుని– కళ్ళనిండా తమకం నిండగా–ముందుకు దూసుకుపోయి పెళ్ళికూతురు, పెళ్ళికొడుకుల చుట్టూ కోట కట్టేస్తున్నారు. వీడియో ఫోటోగ్రాఫర్లు గోల పెట్టేస్తున్నారు. 'మరొక్కసారి తాళికట్టే సీను రిపీట్ చెయ్యాలి సార్.. సరిగ్గా రాలేదూ'

'ఇది ఏమైనా సినిమా అనుకుంటున్నావుటయ్యా? నవ్వుమోరులుండవిక్కడ' అంటున్నాడు పురోహితుడు.

'మళ్ళీ ముళ్ళు వేయనక్కరలేదయ్యా.. ఉత్తుత్త ముళ్ళు వేస్తున్నట్టు.. ఆ... అదీ నటించాలి' అంటున్నారెవరో' ఈసారి సిగ్గుపడలేదు వసంత. ఫక్కుమని నవ్వేసింది. ఈ ఆనంద హేలకి కొంచెం దూరంగా, పెళ్ళికూతురు తల్లి మొహం అంతా కాంతులు వెలిగిపోతుండగా, 'అమ్మయ్యా! అయిపోయిందండి.. అమ్మాయిపెళ్ళి' అంటూ గుండెల మీద బరువు దిగిపోయినట్టు వూపిరి పీల్చుకుంది.

పెళ్ళికూతురు అన్నయ్య శంకరం అటుగా వచ్చాడు. తల్లి మొహంలో వెలిగే మణిదీపాల దృశ్యాన్ని కనుల పండువగా చూస్తూ..

'వాయివా! శంకరం! నీ చెల్లెలు యిక పరాయిదైపోయిందిరా. దీనికోసం నువ్వెన్ని హీనమీనాలు పడ్డావురా.. రెండు రాత్రులు నిద్రాహారాలు మాని– అన్నిటినీ మించి నీ అభిమానాన్ని దిగమింగి.. సహనాన్ని పణంగా పెట్టి, దానిని అత్తవారింటికి పంపిస్తున్నావురా.. వెయ్యి జన్మలకైనా.. వసంతకి నీవే అన్నయ్యగా పుట్టాలిరా..' అంటూ ఆనంద భాష్పాలు రాలుస్తున్న అమృతమూర్తిని వారించి, శంకరం 'అటు చూడమ్మా! డాడీ కనులలో నీళ్ళెలా చిప్పిల్లుతున్నాయో...' తండ్రిని కేకేశాడు–'నాన్నగారు! ఇటురండి. నూతన దంపతుల్ని ఆశీర్వదించండి' తన పాదాలకి నమస్కరిస్తున్న నూతన దంపతులను 'దీర్ఘసుమంగళీ భవ! దీర్ఘాయుష్మాన్ భవ!' అంటూ ఆశీర్వదించి, ఆప్యాయంగా లేపి, కండువాతో కనులొత్తుకున్నాడు సుందరయ్య. 'అన్నయ్యకి దండం పెట్టమ్మా వసంతా! బాబూ శంకరం.. యిటు రా నాన్నా.. బావనీ, చెల్లినీ దీవించు' అంటూ, దరి చేరిన కొడుకు భుజం మీద చెయ్యి వేసి– 'యివి కన్నీళ్ళు కావురా.. ఆనందాతిరేకం.. అంటే' నంటూ శంకరం మొహంలోకి చూసి క్షణం స్థాణువై పోయి 'నీకెందుకు నాన్నా! ఆ ఎర్రని కళ్ళల్లో వెచ్చని కన్నీళ్ళు..' తృప్తిగా అంటూ అటువస్తున్న వియ్యంకుణ్ణి చూసి, అటు కదిలాడు సుందరయ్య.



# –వీరాజీ

'ఇవి అప్పగింతల కన్నీళ్ళు నాన్నగారు' అంట
మూలిగింది శంకరం మనసు.. దండాల పండ
అయిపోతున్నది.

'పై ఏడాదికి కాక ఆ పై ఏడాదికి కొడుకు
అటు పిమ్మట ఎడం ఇచ్చి కుతుర్నీ కనీ..' అంట
ఒకరు దీవిస్తున్నారు. 'అవుతాడు లేవయ్యా!
కాలం పిల్లలకి నీవు చెప్పాలా? ఫ్యామిలీ ప్లానిం
ఎక్స్‌పర్టులు వీళ్ళు' అంటూ మరో పెద్దమనిషి–

ఆశీర్వచనాలైనాయి.. అప్పగింతలైనాయి.

వసంత శంకరం అన్నయ్యాని పట్టుకుని బావు
మన్నది.

# హనీమూన్ ఎక్స్‌ప్రెస్



ఎవ్వరూ తనతో పోట్లాడి అల్లరిపెట్టే చె
ఇలా బేలపడుతుందని వూహించలేక పోయ
శంకరం.

పెళ్ళికొడుకు ఆనంద్–శంకరం అంది
చెయ్యందుకున్నాడు.

'బావా!.. ఇదుగో మా ప్రాణం. దీనిని
చేతుల్లో పెట్టాం. కొన్ని క్షణాల క్రితం దాకా
మాయింటి గారాలపట్టి.. యిక మీ ఇంటి కో
మీ వంశానికి క్షేత్రం! మీ సంసార రథానికి
చక్రం. తెలిసో, తెలియకో–ఈ పిచ్చిపిల్ల యే
పొరపాటు చేస్తే, దీనిని కడుపులో పెట్టు
సహించాలి బావా.. కావాలంటే నన్ను

దండించండి.. నేము రెక్కలు కట్టుకుని వాల్తాము'

–'అట్లా అనకూడదు బావగారూ! మీరు నన్ను ఎంబరాస్ చేస్తున్నారు. నేనే, మీకు సారీ చెప్పాలి. 'మగపెళ్ళివాళ్ళం' అంటూ మాకు ఆరు తరాల దూరపు బంధువులు సైతం మిమ్మల్ని సాధుబాధలు పెట్టారు. యూ ఆర్ గ్రేట్.. అన్నీ టాలరేట్ చేశారు. మీ చెల్లెల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాము. ప్రామిస్! సరేనా?..

ఆనంద్ చూపులు మాత్రం వసంత మీదే వున్నాయి. కాటుక కరిగి బుగ్గమీదికి కారింది. 'తుడుచుకోదేం? అనుకున్నాడు' వీడియోలో పడ్డ తర్వాత దానిని తీసెయ్యలేం కదా!'

అంతలో పురోహితుడు–ఆ వెనుక మరో నలుగురు ముతక పెద్దలు పరుగెత్తుకు వచ్చారు. రైలు కదిలిపోయాక అందుకునే ప్రయత్నం చేస్తున్న ప్రయాణీకుల్లాగా కంగారుగా 'కృష్ణార్జునీయం సాగిస్తుంటే, ఇట్లా మీ ఇద్దరూ యిక్కడ కుదరదు.. అదంతా అవక.. 'నాగవెల్లి'కి ముందు చాలా తంతుంది.. రావాలి.. రావాలి' అంటూ పెళ్ళికూతుర్ని, పెళ్ళి కొడుకుని తరుముకు పోయారు.

## 2

పెళ్ళిళ్ళ సీజనులో తిరుమల ఎక్స్‌ప్రెస్–మ్యారేజి స్పెషల్ లాగా వుంటుంది! కిటకిట లాడిపోతూ వుంటుంది. నూతన జంటలకి హనీమూన్ యాత్ర మొదటి మజిలీ తిరుమలయే. తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ని హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అని పిలిచినా తప్పు లేదు.

విజయవాడ ప్లాట్‌ఫామ్ రద్దీలో–నూతన వివాహ జంటలు–రేగుపండ్ల గంపలో కలిసిన యాపిల్ పండ్లలాగా, యిట్టే కనబడిపోతున్నారు. దొంగ చూపుల పెళ్ళికూతుళ్ళ కింకా–బ్యూటీషియన్ దగ్గర చేయించిన దట్టమైన అలంకారాల చాయలు చెరిగిపోలేదు. వాళ్ళల్లో వాళ్ళే గర్వపడి పోతున్నారు.. సిగ్గుపడి పోతున్నారు– ఏమిటో..



విజయవాడ ప్లాట్‌ఫామ్ నిత్యకోలాహలంగా వుంటుంది. ఆ రోజింకా సందడిగా వుంది. రైల్వే అనౌన్స్‌మెంట్ 'యాత్రీగణ్ కృపయా ధ్యాన్ దీజియే.. విశాఖపట్టణంసే తిరుపతి జానేవాలీ నంబర్ సాత్ చార్ ఆధార్ తిరుమల ఎక్స్‌ప్రెస్, కరీబన్ ఏక్‌ఘంటా విలంబ్‌సే ఆనేవాలీ హై.. యహ్ అను విధాకేలియే క్షమా మాంగ్‌తే హైం..'

వసంతా, ఆనంద్‌లను ప్రేమయాత్రకి రైలెక్కించి 'టాటా' చెప్పడానికి శంకరం వచ్చాడు. రంగురంగుల సరంజామాతో, వాళ్ళిద్దరూ గజ్జెల గుర్రాల్లలా వున్నారు! శంకరం పెళ్ళిపనుల భారంతో అలలసిపోయి–ఎండలో గడ్డిబండీ లాక్కొచ్చిన ఒంటెద్దులాగా బడలికగా, నలిగిపోయి వున్నాడు. ఆనంద్, వసంత్‌లిద్దరూ చూపులతోనే–ఒకర్నొకరు 'మిరాండా' కూల్ డ్రింక్ ప్రకటనలో 'గుండుగాళ్ళ' లాగా తాగేస్తున్నారు.

శంకరం అన్నాడు–'నిదానమే ప్రధానం అన్నట్టు–మన రైలు బండ్లు ఆలస్యంగా వస్తాయి బావగారు'–

ఈరకంలోకి వచ్చిపడ్డారు నూతన దంపతులు 'ఫ్లాస్క్‌లో కాఫీ వుంది.. యిస్తామండన్నయ్యా' అన్నది వసంత.

'ఔనౌను.. యువర్ బ్రదర్ లుక్స్ వెరీమచ్ టయర్డ్' అన్నాడు ఆనంద్.

అంతలోనే మరో అనౌన్స్‌మెంట్. 'తిరుమల ఎక్స్‌ప్రెస్ ఆరోనెంబరు ప్లాట్‌ఫాం మీదికి మరికొద్ది క్షణాల్లో వచ్చును.' అది ఫేడవుట్ అవుతుండగానే శంకరం అన్నాడు 'బావగారూ! ప్రేమయాత్రికులకు సహన పరీక్ష పెడుతున్నారను కోండి రైల్వేవారు..' అంటూ సామాన్లు అందుకున్నాడు.

'మా వూళ్ళో అనౌన్స్ చేసిన ప్లాట్‌ఫాం చివరిక్షణంలో మారిపోకపోతే–ఆరోజు వాన పడాల్సిందే.. రాండి.. మోకాలి పర్వతం ఎట్లాగూ ఎక్కరు మీరు కనుక యిక్కడి బ్రిడ్జిమెట్లు ఎక్కిస్తాను' అంటూ దారి తీశాడు.

'పోర్టర్.. పోర్టర్' అంటున్నాడు ఆనంద్. వసంత అన్న దగ్గర్నుంచి వొక పెట్టే అందుకునే ప్రయత్నం చేసింది. 'పోర్టర్ కోసం చూడకండి సార్! సెల్ఫ్ హెల్ప్ ఈజ్ బెస్ట్ ఇటువంటి సమయంలో నేనున్నాగా.. మీరు పదండి' అంటున్న శంకరం చేతిలోనుంచి తన పెట్టి లాక్కున్నాడు ఆనంద్.

–వసంతకి వ్యానిటీ, వాటర్–రెండూ ఇచ్చేద్దాం. అంటూ కొత్తపెళ్ళాంవేపు గర్వంగా చూసుకుని తృప్తిగా నవ్వేడు ఆనంద్.

నిటారు మెట్ల వంతెనలకి బెజవాడ ప్లాట్‌ఫామ్ పెట్టింది పేరు. అయినా తప్పదుగా! ఆపసోపాలు పడుతూ –ఆరో నెంబరుకు చేరుకుంటున్నారు జనాలు.

వసంత అరిచింది 'అన్నయ్యా జాగ్రత్త! వెనకాతల ట్రాలీ..'

ఆనంద్ కూడా 'బ్యాక్ ఆన్ యు బావగారు' అంటూ శంకరాన్ని పక్కకు ఆగేశాడు.

'అదీ ట్రాలీనా? బుల్‌డోజరా?' అంటూ నవ్వాడు శంకరం. 'అఫ్‌కోర్స్! అందులో వున్నవి 'రొయ్యల వుడులు' అంటూ నవ్వుతున్న శంకరం మాటలకి వసంత వైపు తిరిగి అర్థం చెప్పాడు ఆనంద్ భార్యకి 'టైగర్‌ప్రాన్స్' అన్నమాట.

బాగా ఈతతెలిసినవాడు ఎదురీదుతున్నట్టుగా శంకరం–తిరుమల ఎక్స్‌ప్రెస్ స్లీపర్ కోచ్‌ని పట్టుకుని అందులోకి చెల్లెల్ని, చెల్లెలి మొగుడిని, సామాన్లను కూడా చేరవేసి–'రైట్..రైట్.. యిక పోయిరండి.. మీ హనీమూన్ మొదలైంది' అంటూ రైలు దిగిపోయాడు.

బాగా కుక్కీకుక్కీ కట్టిన బట్టలమూటల్లాగా వున్నాయి కంపార్ట్‌మెంట్లన్నీ.

'ఏమిటంటే.. యింత రష్‌గా వుందీరోజు..?'

'మనకోసమే'నన్నాడు ఆనంద్. కానీ ఎక్కడ వసంతను కూర్చోబెట్టాలో అర్థం కాలేదు. బయటినుంచి శంకరం– వసంతాలూ! వాటర్ బాటిల్ ఇట్లా యివ్వు–' అనికేకేశాడు. అంతలో లోపలికి తొంగిచూసి 'అరే! జంటలు తారుమారే పోయి వట్టుంది. మీ సీట్లలో మీలాంటి 'పెయిరే' ఒకటి సెటిల్ అయిపోయిందే!' అన్నాడు.

'ఔను బావగారూ! చూశాను.. టీసీ వచ్చేదా కానే. ఆనక సర్దుకుంటాం ప్లీజ్' అన్నారని అంటూ ఆనంద్ ఆ ఇద్దరి వైపూ నేరస్తుల్ని చూసినట్టు చూశాడు.

ఆ యువకుడు ఫుల్ సూట్‌మీదున్నాడు. 'రాండి.. సర్దుకు కూర్చుందాం. టీసీ వచ్చి బెర్తులు ఇస్తానన్నాడు' అంటూతన భార్య అవతలి పక్కకి వసంతని, తన వొళ్ళోకి ఆనంద్‌ని ఆహ్వానించాడు. వసతం అప్పటికే టిటికీలోంచి తలకాయ అవతలికి దూర్చి వాళ్ళ అన్నయ్య అందించిన వాటర్ బాటిల్ అందుకోబోతూ 'పోన్లే అన్నయ్యా! సర్దుకుంటాంలే' అన్నది.

టీసీ హుండీలో కానుకలు పడేసే వుంటారు అన్నాడు ఆనంద్ కూడా. భార్య స్వర్గానందం కోసం పరితపిస్తున్నట్టుగా బయట పడకుండా ఆ పిల్లమీదకు వొంగి బావగారికి కృతజ్ఞతలు చెప్పాడు.

అంతలోనే అవకాశం తీసుకుని 'ఆ అమ్మాయి కట్టిన చీర కలర్, బార్డర్ కూడా భలే వున్నాయి అన్నయ్యా' అంది వసంత.

రైలు బండీ ఒక్క మూలుగు మూలిగి కదిలింది.

"అమ్మా! వసంతా! యిక లోపలికి పోయి కూర్చోండి! బావా! ఆల్‌ది బెస్ట్. హ్యాపీగా 'తేనెజాబిలి'ని ఎంజాయి చేయండి. ఏడు కొండల వాడిని అడిగేనని చెప్పండి.." అంటూ చెయ్యి వూపుతున్న శంకరాన్ని కనుమరుగయ్యేదాకా చూసి, ఆ దంపతులు కంపార్ట్‌మెంట్ లోపలి ప్రపంచాన్ని చూడ్డానికి వెనుదిరిగారు. రైలు వేగం కన్నా, స్పీడుగా వుంది–ఉద్వేలంగా వుంది ఆ యిద్దరి మనసుల్లో. 'తిరుపతి–మద్రాస్–బెంగుళూరు–బ్యాక్‌టు పెవిలియన్' అంటున్నాడు ఆనంద్.

'ఇష్షు!' అని జెడ ముందుకు పడేసుకుంది వసంత. కళ్ళుమూసుకుని పాలు తాగుతున్న పిల్లిని కెలా తెలుస్తుంది? ఆ కుర్రాడు జెడపట్టుకుని గుంజాడన్న దృశ్యం–ఆ పెట్టెలోపల పెద్దాళ్ళు అంతా చూశారు. అందుకు వారి ముసిముసి నవ్వులే సాక్ష్యం!

'అయామ్ వినయ్.. ఈమె విధేయ..' అంటూ పరిచయం చేసుకున్నాడు సూటువాలా. విధేయ మెడలో మెరిసే కొత్తబంగారం చూస్తేనే తెలుస్తోంది వాళ్లూ కొత్తజంటేనని.

'రైలు భారంగా కూసింది. 'ఫడఫడఫడేల్' మని శబ్దం చేసింది. పట్టాలు మారిందన్నమాట. ఆ బండిలో బంగారం మోసే నూతన వధువులే ఎక్కువ. కనుక కాస్త యింజన్‌కి భారమే మరి!

రైలు పట్టాలు మారినపుడు కొత్తగా పెళ్ళయి, భర్తలతో 'ప్రేమయాత్రల'కు సాగుతున్న అమ్మాయిలందరికీ తమ జీవితాలు కూడా కొత్తపట్టాలెక్కాయన్న ఆందోళన లాంటిది గుండెల్లో మెదిలింది.

వసంతా, విధేయా పక్కపక్కన కూర్చున్నారు. వినయ్ ఆనంద్‌ఓ 'ఫైవ్ మినిట్స్ సార్? కండక్టర్ వచ్చేస్తాడు. హుండీలో కాన్కలు పడేశా లెండి' అంటూ నవ్వాడు.

'దట్సాల్‌రైట్' అని ఆనంద్ కూడా లేచి నిలబడ్డాడు.

వసంతా, విధేయ వున్న వరసలోనే కూర్చున్న ఓ సిల్కులాల్చీ, కండువా పెద్దమనిషి వెనకటి కాలపు రైలు ఇంజన్‌లా గువ్వగువ్వ మని పొగ వదిలేస్తూ సిగరెట్ తాగేస్తున్నాడు.

వసంత తట్టుకోలేక పోయింది.

కొత్తమొగుడు కనుక ఆనంద్‌కి కొండంత ధైర్యం వచ్చింది. 'సార్! సార్! ఇదన్యాయం! మీరా సిగరెట్‌ను పారెయ్యాలి.. లేడీస్ పొగకి తట్టుకోలేకపోతున్నారు.. ప్లీజ్..' అన్నాడు.

గట్టిగా వో దమ్ములాగేసి 'సరే! పారెత్తన్నాంగా.. యిది పారేడమంటి రూపాయలు అవతలకి యిసిరేడమే' అంటూ ఆ కండువా పెద్దమనిషి దుఃఖంగా మొహం పెట్టి సిగరట్ అవతల గిరాటేశాడు.

(మిగతా ౬౫వ పేజీలో)



వచ్చేవారం

గురజాడ వీధి శీర్షికలో–

తెలంగాణాకు చెందిన

ప్రముఖ కథా రచయిత

బి.ఎస్.రాములు

ఆంధ్రజ్యోతి కోసం

ప్రత్యేకంగా రాసిన కథ

'మెరుగు'

(రవాపజా అరువరు)

వసంతమొహంలో చిన్నపిసరు గర్వం ప్రతిఫలించింది. అంతలో ఎంగిలాకులు రెండు తెగిన గాలిపటాల్లాగా.. 'ఛీ! ఛీ! యివేవో పాదు ఆకులు మీద పడ్డాయి' వసంతా, విధేయ కూడా కంగారు పడ్డారు, విసుక్కున్నారు

'ఏమండోయ్! పై బెర్త్ జెంటిల్‌మాన్! క్రింద మనుషులున్నారు. డస్ట్‌బిన్‌కాదు' అరిచాడు ఆనంద్.

'బయటికే యిసిరేనయ్యా! దాందుంపతెగిరి.. ఎదురుగాలిక్కావాల్న.. లోపకొచ్చేసినై..'

'చూస్కోవాలి కదండి మరి!'

'ఏమీ అనుకోబాకమ్మా! దిగివచ్చాడు తీసేద్దారిలే.. అవి ఉత్త ఆకులే. మొత్తం క్లీన్ చేసేశా. కడిగేసినట్టు నాకేత్తాం. అది మా అలవాడు' అంటూ పై బెర్త్ మీదనే అటు తిరిగి సిగరెట్ లైటర్ తీసుకున్నాడు పైబెర్త్ ఆసామీ.

'ఐరోపా దేశాల్లోనైతేనా? అరిటిపండు తొక్కా-సిగరెట్ పీక కూడా తీసుకెళ్ళి డస్ట్‌బిన్‌లో వేపిరావాలి. బయటక్కూడా విసిరేయకూడదు' అన్నాడు వినయ్.

'మరట్లాగవవాకు అబ్బాయ్!దేశభక్తి ముఖ్యంగా వుండాల.. వేను మాత్రం పారెయ్యలేదా? కాస్ట్లీ ట్రిబుల్ ఫైవ్ సిగరెట్.. ఏందో.. 'యివాళ్ళంతా కొత్త పెళ్ళికూతుళ్ళ స్పెషల్ అయిపోయింది..'' సిల్కులాల్చీ కండువా ఆసామికి యింకా పారేసిన సిగరెట్‌మీద మమకారం చావలేదు.. బాధపడ్డాడు.

ఆనంద్ మంచిగా మొహం పెట్టాడు. అది ప్రయాణాల్లో చాలా అవసరం 'మిమ్మల్ని కాదు సార్! .. ఆ పైనున్న పెద్దాయన చూడండి! టిఫిన్ ఆకులు కింద పారేశాడు.. ' అంటూ సముదాయించాడు.

ఈ మాటలకి కూడా కండువా ఆసామివే 'రియాక్ట్'య్యాడు. పైనున్న పెద్దమనిషి ధూమపానామృత సేవనంలో మునిగిపోయివట్టున్నాడు. మాటాడలేదు.

చెప్పాడు కదటండీ 'నేరం వాది కాదు రైలు స్పీడుది. కాస్త సహనం వుండాలయ్యా.. యువకులు మీరు.. పొసైటీలో కలిసిపోవాల'

'ఏం పొసైటీవో.. ఎంగిలాకుల్లో కలిసిపోతున్నాం. మీరు పొలిటీషియన్ లాగ వున్నారే?' ఆనంద్ జోకు వేశాడు.

'పై ఆయన పొలిటిక్స్‌లో పండిపోయాడు. నాదేం వుందిలే. కాని ఇద్దరం కూడా పట్టణంలో కొన్ని ల్లర్లం. పేపర్లలో పడతానే వుంటాం' అన్నాడు సిల్కులాల్చీ.

'ఇగవేం? మీకు, మేం పరిశుభ్రత గురించి చెప్పగలమా? పేర్లేమిటో తెలియకుండా-పేపర్లలో పడ్డామంటే ఎట్లా తెలుస్తుంది సార్' నవ్వాడు అదోలాగా ఆనంద్.

'శోభనాద్రి నా పేరు. పై శాల్తీని ఇద్దరు శ్యాంబాబు అంటారు. అసలు జనాల్లో కలవాలనే ప్రిన్సిపులుంది మాకు.. లేకుంటే ఫస్ట్‌క్లాసెక్కి పోయేవాళ్ళం..''

ఈలోగా కండెక్టర్ వచ్చి, రెండో జంటకి బెర్త్‌లోపే చూపించాడు-వినయ్, విధేయలు 'థాంక్సండీ! వస్తాం' అంటూ వసంత,ఆనంద్‌లు గమనించేలోపలే వెళ్ళిపోవడం జరిగిపోయాయి.

'అమ్మయ్యా! నా సీటు నాకొచ్చేసిందోచ్' అంటూ ఆనంద్ వసంత పక్కన చతికిలపడ్డాడు.

ఓరగంట చూశాడు సిల్కులాల్చీ. 'కొత్తగా పెళ్ళయింది.. అందుకే ఆత్రం' అంటూ గొణుక్కున్నాడు. 'తేనె జాబిలి కెళ్తున్నారట్టుంఇ' అంటూ నవ్వాడు గట్టిగా.

మొదట అర్థం కాలేదు వసంతకి-తరువాత గ్రహించినట్టు నవ్వేసింది. ఎదురుగా కూర్చున్న పెద్దమనిషి 'ఇవ్వాలిది హనీమూన్ ఎక్స్‌ప్రెస్‌లాగే వుంది' అంటూ మాట కలిపాడు. 'వచ్చేటపుడు దీనిని గోవిందా ఎక్స్‌ప్రెస్ అంటారు. గొప్ప తేలికగా వుంటుంది' అంటూ ఆనంద్ కూడ నవ్వాడు.

సిల్కులాల్చీ అన్నాడు. 'కొత్త భార్య గందా అని ఫోజా..? నిజంగానే 'యిది' లేదా? అంటు ట్రిబుల్ ఫైవ్ సిగరెట్ పెట్టెమీద మునివేలుతో కొట్టాడు. ఆశపడతాడేమోనని..

'ఫోజులు మాకెందుకు లెండి.. మేం రాజకీయాల వాళ్ళం కాదుగా..' అంటూ ఆనంద్ గొప్ప 'రిపార్టీ' యిచ్చాననుకుంటూ వుండగానే వసంత 'ప్చ్.. ప్చ్.. ఇదేమిటండి పైనుంచి బూడిద రాలుతోంది! ఛీ..ఛీ.. కొత్తపట్టుచీర కట్టుకోవడం నాదే బుద్ధితక్కువ' అంటూ చీరమీద పడ్డ బూడిద దులుపుకుంది.

'విబూదా.. పైన ప్రొఫెసర్ కోవూరు గాని లేదు కదా?' అంటూ పైకి చూశాడు.

పైన యిందాకటి 'ఎంగిలాకుల కౌన్సిలర్ గారే' సిగరెట్ తన్మయంగా కాల్చుకుంటున్నాడు.

ఆనంద్ లేచాడు. 'మీకు సోషల్ రెస్పాన్సిబిలిటీ వుండాలండీ.. మీ 'ఏష్' మామీద రాలి మమ్మల్ని పవిత్రం చేస్తోంది..' అంటూ కొంచెం ధైర్యంగానే తగులుకున్నాడు.

'పోసినీ సిగతరగా.. మళ్ళీ ఏందొచ్చింది సామీ! నుసి ఎగిరింది గావాల్న. సోషల్ రెస్పాంసిబిలిటీ అంటే ఏందో మాకు తెలవదులే' అన్నాడు సిగరెట్ రెండో చేతిలో మార్చుకుని!

'సామాజిక స్పృహ అంటూ మీ వాళ్ళే అంటుంటారు. పేపర్లో పడుతూ వుంటుంది లెండి' అన్నాడు ఆనంద్.

మీదాయన కాస్త లేచి-'అది మాకుకాగపోతే మరెవళ్ళకుంటుంది? ముంగల క్రింద కూచుని సిగరెట్ ఎలిగించితే.. అదుగో ఆ కళ్ళజోడాయన 'నాభార్యకు దోకులొస్తున్నాయని నన్ను పైకి నెట్టేశాడు'అంటూ తన వ్యంగ్యోక్తికి తానే నవ్వేసి 'అసలీ బెర్త్ ఆయనదీ. అదే నువ్వన్నావే. సోషల్ రెస్పాన్స్. అదుండబట్టే యిందాక వచ్చింది మరి!' అంటూ ఎదురు సీటాసామి వేపు, మాటుందించమన్నట్టుగా చూశాడు.

గుర్రుగుర్రుమని చూశాడు తప్ప మాటాడలేదు. కొంచెం నొచ్చుకున్నాడు సిగరెట్ వాలా.



టాబూ గోల

ఇదెక్కడి గొడవరా బాబూ అనుకుంటూ టాబూ నెత్తిన చేయ్యేసుకొని లబో దిబో మంటోంది. టాబూ లవర్ సాజిద్ నడియా వాలా టాబులో దివ్య భారతి కటింగ్స్‌వున్నాయని ఆమధ్య ఎక్కడో పార్టీలో నోరు జారాడట. పోలిక అంటేనే పొలికేక పెట్టే టాబూ ఈ వ్యాఖ్య విని ఇదేం పోగాలంరా బాబూ అనుకుంటుందట సాజిద్‌ను చూసి!


# రూ. 2,50,000/-లు విలువగల బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| 11 | 16 | 9 |
| 10 | 12 | 14 |
| 15 | 8 | 13 |

ప్రత్యేక బహుమతి:
హీరో హోండా
మోటార్ సైకిల్ (లేదా)
చేతక్ స్కూటర్ (లేదా)
కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 7 | 12 | 5 |
| 6 | 8 | 10 |
| 11 | 4 | 9 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకము క్రింద కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

పై ఉదాహరణలోవలె ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై 9 గడులను రూపొందించండి. నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 27 వచ్చేలా 5 నుండి 13 వరకుగల అంకెలను వాడండి. ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై మీ ఎంట్రీలను ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

**MUSIC BANCK (A.W )**
POST BOX No: 9321, DELHI-110031

'ఛా! ఏం అప్పర్‌బెర్తులో.. యిక్కడ 'ఏష్ట్రే' లైవా తగలలేశారు కాదూ.. గట్టిగా వో పిటిషన్ రాసెయ్యాల.. నేరుగా రాంవిలాస్ పాశ్వాన్‌కాడికే పంపించేగల్ను యావనుకుంటువ్నారో..' అంటూ సిగరెట్ పారెయ్యడానికి నిర్ణయించుకున్నాడు బెర్త్‌వాలా.

'యిదుగోవమ్మాయ్! పారేస్తన్నా.. ఏదీ కాస్త తలకాయ ఎవక్కి లాక్కో అమ్మా!' అంటూ బెర్త్ మీదమంచే క్రిందకి తల, చెయ్యి వ్రేలాడ దీసి సిగరెట్ విసిరేశాడు. కలువుగోలుగా నవ్వేసి–'కొత్తపెళికూతురులా, కొడుకులా వున్నారు. ప్రయాణాలు అలవాటు లేదు గావాల్నా' అని అడిగాడు. వసంత వైవు వాత్సల్యం, తమకం–రెండు మిళాయించిన చూపొకడి విసిరాడు.

వసంతకేం బెరుకులేదు. ఇంకా పెళ్ళిపీటల మీదవే వున్నట్టుంది కనుక కాస్త అలా వుంది అంతే! జవాబిచ్చింది 'సిగరెట్‌లు, ప్రయాణాలు మాకు రెండు అలవాటు లేవు సార్! కానీ మీరేం చేశారు? కాల్తూ వున్న సిగరెట్ పీకనట్లాగే అవతలికి విసిరేశారు'

'అరిపోతది లేమ్మా'

'ఏమారడం? అదుగో గడ్డివామిమీద పడ్డది అది. 'ఫరుశురామప్రీతి' అయిపోయుంటుందీపాటికీ'

'వార్నీ.. కొత్తపెళ్ళి కూతురు గందా.. మాటలు రావనుకున్నాను. యిగ లాభం లేదు. నీ సోషల్ స్ప్రహ అన్నావే దానికోసమైనా నువ్వింక పైబెర్తు మీద కొచ్చెయ్యాలమ్మా. నే దిగి, మా బావగారితో ఒక్క రెండాటలేసుకుంటాను' అంటూ దబ్బున క్రిందికి దూకాడు సిగరెట్ ఆసామి.

స్థూలకాయం కదా.. రైలు ఆ కుదువుకు అదిరిపట్టయింది.

'భా..భా' కూతపెట్టింది. ఆనంద్ కూడా నవ్వేసి వ్యంగ్యంగా 'ఫర్వాలెదు లెండి. మాకు చిన్నప్పుడు వో లెక్చరర్‌గారుండేవారు. అతను కూడా ఛండాలమైన చైన్ స్మోకర్. టాలరెన్స్.. టాలరెన్స్ అంటూ వుండేవాడు మమ్మల్ని. అంటూ భార్యవైపు తిరిగి 'కొటో ఛాన్స్. ఎంగిలాకులు పడవు. విభూదిరాలదు. టాప్ కెళ్ళిపోతావా?' అంటూ నగానికి లేచి నిలబడ్డాడు.

అంతలో ఎదురుగుండా వున్న కళ్ళజోడాయన వులిక్కిపడి.. 'స్వామి! పెళ్లి కొడుకు గారు! సహనమూర్తి' అంటూ బలవంతపు నవ్వు ఒకటి నవ్వాడు. మధ్యలో 'మీకేం కడువునొప్పి' అన్నట్టుగా చూశాడు ఆనంద్.

కళ్ళజోడాయన నవ్వాడు 'దొంగలు దొంగలు కలిసి వూళ్ళు పంచుకున్నారట..! అలాగ ఆయన దిగాడు. బెర్త్ దానం చేశాడు. మీరు ఎక్కమంటున్నారు.. ఇది సోషల్ ఇన్‌జస్టిస్.అంటాను నేను..' అన్నాడు గంభీరంగా.

అర్థం కాలేదు నూతన దంపతులిద్దరికీ. అతగాడే వివరించాడు.

'ఆ బెర్త్ మాయావిడది. ఆ కౌన్సిలర్ గారే అన్నాడుగా–వాళ్ళవిడ డోక్కుంటున్నది గనుక పైకి పోయావనీ''–

వసంత సర్ది చెప్పింది 'అయామ్ సారీ! మీరే పై బెర్తికి వెళ్ళండి. మావి మిడిల్ బెర్తులున్నాయిగా' అంది.

'తల్లీ! నీ పెద్దలకు దండం పెడతాం గానీ.. నా మాట ఇనుకోండి'.

'తప్పతుందా? అదేదో చెప్పితగలడ'మన్నట్టు చూశారంతా. 'చూదు కళ్ళజోడాయన గారూ! ఇవ్వడీ పెళ్ళి కుమార్తె పైకి వెళ్ళిపోయిందనుకో.. మనం క్రింద నలుగురవుతాం–ఈ పెళ్లికొడుకుని కూడా కలువుకుందారి.. ఏమంటారు? శ్యాంబాబు కాడ కొత్తపేక ముక్కలున్నాయి. సరదాగా వో రెండేసేద్దాం.. కంవుండదు.. నుసిరాలదు..

'భలేగా వుంటుంది.. కట్ జోకర్ ఏసుకున్నాం అనుకో–రైలు పడిపోయిన తెలవదనుకోండి' అంటూ శ్యాంబాబు అందుకున్నాడు.. 'ఇహీ' మని కారాకిళ్లీ పళ్ళు బైటపడేలా నవ్వాడు కూడా.

కళ్ళజోడాయన మొహంలో ప్రసన్నత వెలిగింది. ఆనంద్ మాత్రం 'నాకు పేకాట రాదు' అంటూ ఫెడీమని జవాబిచ్చాడు.

ఈసారి కళ్లజోడాయనది వంతు. 'అట్లా గన కండి యంగ్ మ్యాన్‌గారూ! ఈ కాలం కుర్రాళ్ళకి రాందేమీ వుండదు. . మాకు నేర్పిస్తారు' అన్నాడు.. అని వసంతవైపు తిరిగి 'ఏంటమ్మా! కొత్త పెళ్ళికూతురా! మీ ఆంటీని కూడా' అంటూ వాళ్ళావిడ వైపు సమ్మతికోసం చూసి 'పైకి లాక్కుంటావా.. మీరు పైన హాయిగా.. క్రింద మేం హాయిగా.' ప్రాధేయపూర్వకంగా వుందతని కంఠం.

'నోస్మోకింగ్.. ఓన్లీ ప్లేయింగ్ సైలంట్ కార్డ్స్' అంటూ నవ్వాడు సిల్కులాల్చి శోభనాద్రి.. 'సరేనా?'

'నన్ను అపార్థం చేసుకోను అంటే ఒక్కటంటాను' అంటూ శ్యాంబాబు లెక్చరందుకున్నాడు. 'ప్రజాస్వామ్యంలో ఒక్కటుండాలా.. అదే టాలరెన్స్.. మనది గాంధీగారి దేశం. కుల,మత, వర్గ రాగద్వేషాలుండరాదు..' అందరూ నవ్వేశారు. అసలాయన మాటలకి సందర్భం లేదు అన్నట్టుగా నవ్వేశారు.

ఉత్త అమాయకులుమీరు అన్నట్టుగా చూశాడు శ్యాంబాబు. కొనసాగించాడు లెక్చర్.

'ఒకరి అలవాట్లను ఒకరు గౌరవించాల. యిదే మీటింగిచ్చా నిన్న సాయంకాలం. అంతా కలిసి మెలిసి పోవాల.. సరదాలు పంచుకోవాల.. లేదా, నేను చుట్ట గాల్చుకోవాల"

వసంత కల్పించుకుంది 'అంటే మావారు పేకాట నేర్చుకోవాలంటారు. అంతేనా? పోనీ ఆడండీ' అన్నది పై బెర్తుకెళ్ళే ప్రయత్నంలో భర్తవైపు సగం సిగ్గుగా చూసింది.

ఆనంద్ ఆలకపాన్పు మీదున్నట్టు మొహం పెట్టాడు. శోభనాద్రి అందుకున్నాడు. 'యింత చిన్న విషయం ఇది. రైలుప్రయాణం అంటే ఏంది? సొసైటీ అన్నమాట! మరి యిక్కడే మీ నూతన దంపతులకి అభిప్రాయల డిఫరెన్స్ వచ్చేస్తే ఎట్లా? ఇంకా బోలెడు జీవితం వుంది.. గాంధీగారేంటన్నారు? టోలరెన్స్.. టోలరెన్స్ చాలా ముఖ్యం..' అందుకేగా ట్రిపుల్ ఫైవ్ అయినా గిరువ తిప్పి యిసిరేశాను.

వసంత,ఆమెతోబాటే డోకుల ఆంటీ కూడా పై బెర్త్‌మీదికి ఎక్కేశారు.

వసంత నవ్వింది 'టాలరెన్స్ అంటే చాలా యిష్టం సార్. మాక్కూడా అంచేత దీపం తీసెయ్యండి' అని కొంటెగా చూసింది భర్తవైపు.

కళ్ళజోడాయన అన్నాడు 'అమ్మో! కొత్తపెళ్ళికూతురు చాలా గడుసు పిల్లండోయ్!'

'సూట్‌కేసులు తీసి, మధ్యలో సర్దుతున్నాడు శోభనాద్రి.. మధ్యలో టేబిల్ కావాలిగా. 'ఈ కాలం అమ్మాయిలే అంత మాస్టారూ! మా మేనకోడలొకామె వుంది. ఇట్లాగే వుంటుంది.. పేకాటలో దాన్నెవడూ జయించలేడు..' అంటూ అనునయంగా నవ్వాడు శ్యాంబాబు.

'మాయావిడకి లైటుంటే గాని నిద్దర పట్టదు. మాకు పవర్‌కట్ రోజుల్లో కూడా డబుల్ బిల్లు అవుతుంది' అన్నాడు కళ్ళజోడాయన. పైనున్న ఆంటీ కూడా మాట కలిపింది.

'అబ్బాయిని కూడా పైబెర్త్‌మీదకు తోలెయ్యండి' అంది. 'ముగ్గురా?' అన్నాడు ఆనంద్ అప్రయత్నంగా, ఆశ్చర్యాన్ని దాచుకోలేక.

'మధ్యలో నేవెందుకు పానకంలో పుడకలా.. నేను దిగుతాలే బాబూ. మీ అంకుల్‌కి పార్టనర్‌గా నేనే వుండాలి దైనికైనా..' అంటూ ఆమె, పేకాటకి 'సై' అన్నట్టు చూసింది.

వసంత 'ఏమక్కరలేదంటూ' సిగ్గుతో మెలికలు తిరిగింది కానీ లోపల ఆశగానే వుంది. మగడు పైకి రావాలనే వుంది.

పక్క 'వింగ్'లో కూడా పెళ్ళిపార్టీయే కాబోలు 'పైసే లేలో. జూతే లేలో..' అంటూ గానాబజానా సాగుతోంది. నవ్వులగోల ఎక్కువైంది.

రైలు గుక్కతిప్పకోకుండా పరుగెడుతున్నదల్లా 'భాభా' మని హుషారుగా కూతవేసింది!

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిపాయిలిద్దరూ అటునుంచి పోతూ 'బంగారాలుంటే జాగ్రత్తగా చూసుకోండి. మెలకువగా వుండండి. లైట్లార్పకండి' అంటూ వెళ్ళిపోయారు. వాళ్ళు కంబళ్ళు, తలగడలు అవీ పట్టుకుని నిద్రకు సిద్ధంగా వాళ్ళ బెర్తుల దగ్గరకి పోతారన్నమాట!

రైలు రొదకొడా వినబడనంతా గట్టిగా నవ్వేశారు శోభనాద్రి, శ్యాంబాబులు 'లైట్లార్పొద్దన్నారుగా పోలీసులు" అంటూ.

పేకముక్కలు పంచేశాడు కళ్ళజోడాయన. ఈలోగా 'ఆంటీ' ఎప్పుడు క్రిందికి దిగి వచ్చిందో, ఆనంద్ పైకి ఎప్పుడెళ్ళాడో తెలీదు.

గూట్లో గువ్వపిట్టలాగా–ఈ ప్రపంచంతో సంబంధం లేనట్టుగా వున్నారు ఆ ఇద్దరు. 'తేనె'కన్నా 'చంద్రుడి' కన్నా ఆ 'హనీ–మూన్' కపుల్‌కి–అప్పర్‌బెర్తే ఏకాంతం అందిస్తోంది..

క్రింద కట్‌జోకర్ ఆట రంజుగా సాగుతోంది. వెలుపల ఆలస్యంగా ఉదయించిన గుడ్డి చందమామ–పల్చపల్చగా వెన్నెల ప్రసరిస్తూ–కదలిపోతున్న రైలుపెట్టల కిటికీలలోనుంచి లోపలికి తొంగి చూడాలన్న విఫలప్రయత్నం చేస్తున్నాడు. ●